TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 341 | శుక్రవారం 18-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

### కేసీఆర్ హయాంలో వేల ఫోన్లు

## ట్యాప్ చేశారు

**ఎమ్మెల్సీ చింతపండు నవీన్**

**హైదరాబాద్, జూలై17:** బీఆర్ఎస్ పాలనలో వేల మంది ఫోన్లను ట్యాప్ చేశారని, నాటి సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోవడం వల్ల ఈ అరాచకం బయటపడిందని, లేదంటే ఇప్పటికీకొనసాగేదన్నారు. సీఎం రేవంత్ కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని నవీన్ చెప్పారు. తనతో పాటు తన కుటుంబ సభ్యుల ఫోన్లనూ ట్యాప్ చేశారనిఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి వాగ్మూలం ఇవ్వడానికి తీన్మార్ మల్లన్న సిట్ కార్యాలయానికి వచ్చారు.

### బనకచర్లపై ఏం జరిగిందో

## ఇద్దరు సీఎంలూ చెప్పాలి

**ఇద్దరూ సొంత అజెండాలతో ఢిల్లీ సమావేశానికి వెళ్లారు**

**42% రిజర్వేషన్లు బీసీలకేనంటే ప్రధానిని ఒప్పిస్తా: సంజయ్**

**హుజూరాబాద్, జూలై 17:** కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏం జరిగిందో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రజలకు బహిర్గతం చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. సమావేశంలో ఏం జరిగిందో ఇరు రాష్ట్రాల ప్రజలకు వివరించాల్సిన బాధ్యత వారిద్దరిపై ఉందని, ఇద్దరూ తలో మాట తలో మాట చెప్పడం సరికాదన్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో సంజయ్ విలేకరులతో మాట్లాడారు. కేంద్రం పెద్దన్న పాత్ర పోషించిందన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని చెప్పారు.

# కేటీఆర్ పిరికిపంద

## డ్రగ్స్ పరీక్షలకు సిద్ధమన్నాడు.. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నాడు

**పరీక్షలకు జుట్టు, రక్తం ఇస్తానని చెప్పి.. తర్వాత మాటమార్చాడు**

**ఆయన చుట్టూ ఉన్నోళ్లంతా గంజాయి బ్యాచే కదా!**

**చీకట్లో రహస్యంగా లోకేశ్‌తో ఎందుకు భేటీ అయ్యారు!?**

**పనితనం తెలుసు కాబట్టే ప్రతిపక్ష నేత హోదా ఇవ్వట్లేదు**

**కేటీఆర్, హరీశ్, కవితలకు వాళ్ల ఇంట్లోనే విలువ లేదు**

**42 కోటా అమలుకు మా వ్యూహం మాకుంది.. అమలు చేస్తాం**

**మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ, జూలై 17:**
"నేనెప్పుడూ డ్రగ్స్ తీసుకోలేదని, పరీక్షలకు సిద్ధమని కేటీఆర్ సవాల్ విసిరాడు. ఆ తర్వాత పిరికిపందలా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నాడు. నేను స్వయంగా అమరవీరుల స్తూపం దగ్గరికి వెళితే.. రాకుండా పారిపోయాడు. పరీక్షల కోసం రక్తం, జుట్టు ఇస్తానని సవాల్ విసిరి, మాట మార్చి కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నాడు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేటీఆర్‌ది గంజాయి బ్యాచ్ అని, ఆ బ్యాచ్ సవాల్ విసిరితే తాను స్పందించాలా? అని ప్రశ్నించారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని తన అధికారిక నివాసంలో గురువారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. "కేటీఆర్ సన్నిహితుడు, వ్యాపార భాగస్వామి కేదార్ రకరకాల డ్రగ్స్ ఒకేసారి తీసుకొని దుబాయ్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. దానికి సంబంధించిన ఫోరెన్సిక్ నివేదికను తెప్పించాం. అసెంబ్లీ సాక్షిగా ఆ నివేదికను బయట పెడతాం. కేటీఆర్ బావమరిది ఫాంహౌసలో గంజాయి, డ్రగ్స్‌తో దొరికాడు. కేటీఆర్ చుట్టూ ఉన్నోళ్లంతా గంజాయి బ్యాచ్‌నే కదా?" అని ప్రశ్నించారు. వాళ్ల మాటలకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అధికారికంగా తాను చర్చల్లో పాల్గొంటే తప్పుబడుతున్న కేటీఆర్..ఆ రాష్ట్ర మంత్రి లోకేశ్‌తో చీకట్లో రహస్యంగా ఎందుకు భేటీ అయ్యారో చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీశారు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగినట్టు.. కేటీఆర్ చేసేవన్నీ ఎవరికీ తెలియదనుకుంటే ఎలాగని ప్రశ్నించారు. ఆయన హైదరాబాద్‌లో చీకట్లో ఎవరికీ తెలియకుండా లోకేశ్‌ను కలిసిన విషయం అందరికీ తెలుసన్నారు. దాంతో, 'మీరు కూ డా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారా?' అని విలేకరులు ప్రశ్నిం చగా.. ఆ అవసరం తమకు లేదని, వారి భేటీ గురించి బీఆర్ ఎస్ వ్యక్తులే అందరికీ చెబుతున్నారు కదా? అని బదులిచ్చారు.

**కేటీఆర్‌ను నాయకుడిగా ఇంట్లో వాళ్లే ఒప్పుకోవట్లేదు**

కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదని, ఇంట్లో వాళ్లే కేటీఆర్‌ను నాయకుడిగా ఒప్పుకోకపోతే ఇక ప్రజలెలా అంగీకరిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని తండ్రి దగ్గరికి వెళ్లి అడగలేని కేటీఆర్.. సవాళ్లు విసరడం విడ్డూరంగా ఉంది. కేటీఆర్ పనితనం తెలుసు కాబట్టే.. ఆయన ఎలాగూ పనికిరాడనే కేసీఆర్ ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు. ఉచిత, పనికిమాలిన సలహాలు ఇవ్వడం, సవాళ్లు విసరడం మానేసి ముందు ఇంటి సమస్యను పరిష్కరించుకోండి. అది సాధ్యం కాకపోతే కనీసం ఇంటికే పరిమితం కండి. అప్పుడు కనీస మర్యాదైనా దక్కుతుంది" అని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీశ్, కవిత తీసేసిన తహసీల్దార్లని, వాళ్లకు ఇంట్లోనే విలువ లేదని, ప్రజలకు ఏం చేప్తారని విమర్శించారు.

**తప్పు చేస్తే శిక్ష తప్పదు.. ఎవరూ తప్పించుకోలేరు**

తప్పు చేస్తే తెల్లారే శిక్ష పడకపోవచ్చని, కానీ, శిక్ష తప్పదని, దాని నుంచి ఎవరూ తప్పించుకోలేరని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌ను మొదటే అరెస్టు చేయలేదు. దర్యాప్తును కొలిక్కి తీసుకొచ్చిన తర్వాత చివర్లోనే అరెస్టు చేశారు. తెలంగాణలో జరిగిన కుంభకోణాల్లోనూ ఇప్పుడు అలాగే జరుగుతుంది. ఎన్నో సినిమాల్లో చూస్తాం కదా? విలన్ సినిమా చివర్లోనే చనిపోతాడు. అప్పటి వరకూ ఓపిక పట్టాల్సిందే" అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్ రావులపైబీ ఈ ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్, విద్యుత్తు కొనుగోళ్లలో జగదీశ్ రెడ్డిపై విచారణ జరుగుతోందని వివరించారు.

### 38 గ్రామాల్లో స్టీల్ బ్యాంకులు

**మహిళా సంఘాలకు ప్లేట్లు పంపిణీ చేసిన గవర్నర్, మంత్రులు**



**సిద్దిపేట, జూలై 17**

పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య సంరక్షణను కూడా మానవసేవగా పరిగణిస్తారని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రజల ఆరోగ్యంతో పాటు భూమి ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం 38 గ్రామైక్య మహిళా సంఘాలకు స్టీల్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌తో కలిసి గవర్నర్ పాల్గొన్నారు. భూమిని కలుషితం కాకుండా కాపాడుకోవాలని, ప్లాస్టిక్‌ను నియంత్రించడమే లక్ష్యంగా ప్రజలందరూ పనిచేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో మహిళలకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందించాలనే ఆలోచన ప్రశంసనీయమని మంత్రి ప్రభాకర్‌ను కొనియాడారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నియంత్రణ కోసం పొన్నం ప్రభాకర్ చేపట్టిన స్టీల్ బ్యాంకు ఉద్యమం చాలా గొప్పదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం లోనూ స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసి హుస్నాబాద్‌ను ఆరోగ్య హుస్నాబాద్‌ను తీర్చిదిద్దుతానని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో 74 వేల స్టీల్ బ్యాంకు కిట్లు పంపిణీ చేశామని తెలిపారు.

### అడ్డంగా దొరికిన

## రేవంత్

**బనకచర్ల అంశమే అజెండా అని ఆకాశవాణి రేడియో కూడా చెప్పింది: హరీశ్**



**హైదరాబాద్, జూలై 17**

బనకచర్ల విషయంలో బుకాయించి సీఎం రేవంత్‌రెడ్డి నగ్నంగా దొరికిపోయాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. బనకచర్ల అంశమే అజెండాలో ఉన్నట్లు ఏపీ మంత్రి వెల్లడించడమే కాకుండా.. కేంద్రం పరిధిలోని ఆకాశ వాణి రేడియోలోనూ ప్రసారమైందని చెప్పారు. కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 763 టీఎంసీల నీళ్ల కోసం కొట్లాడుతూ.. 500 టీఎంసీలు చాలనడం దౌర్భాగ్యమని మండిపడ్డారు. గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో హరీశ్ చిట్‌చాట్ చేశారు. ఏపీతో తన చీకటి బాగోతాన్ని కప్పి పుచ్చుకునేందుకు, బనకచర్ల అంశాన్ని పక్కదోవ పట్టించేందుకే రేవంత్ కేటీఆర్‌పై విమర్శలకు దిగారన్నారు. డ్రగ్స్, గంజాయి అంటూ మోకాలికి బోడి గుండుకు ముడిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అర్ధరాత్రి ఏపీ మంత్రి లోకేశ్‌ను కేటీఆర్ కలిశారని సీఎం చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదు. ఆయనలా దొంగచాటుగా అర్ధరాత్రి కార్లలో తిరిగే అలవాటు మాకు లేదు.

## సీఎం రేవంత్‌కు హైకోర్టులో ఊరట

**ఆయనపై 2016 నాటి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కొట్టివేత**



**హైదరాబాద్, జూలై 17:**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2016లో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదైన ఆ కేసును హైకోర్టు గురువారం కొట్టేసింది. ఘటనా స్థలంలో రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా లేరని, ఆయనకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సెక్షన్లు వర్తించవని స్పష్టం చేసింది. రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ అనంతరం ఈ తీర్పు వెలువరించింది. తీర్పు ఇచ్చే ముందు.. పిటిషన్‌ను మరో హైకోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించామని ఫిర్యాదుదారు ఎన్ పెద్దిరాజు తరపు న్యాయవాది చెప్పడంపై జస్టిస్ మౌషమీ భట్టాచార్య అసహనం వ్యక్తం చేశారు. అయితే ఫిర్యాదుదారు ఇప్పటికీ చట్టప్రకారం ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవచ్చని, తమ విధి ప్రకారం తీర్పు ప్రకటించామని స్పష్టం చేసింది. ఈ కేసు వివరాల్లోకి వెళ్తే.. నాడు రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, మరో వ్యక్తి తనను కులం పేరుతో దూషించారని రాజోల్ ఎస్సీ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ఎన్ పెద్దిరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోపన్‌పల్లి గ్రామం సర్వే నంబర్ 127లోని సొసైటీకి సంబంధించిన భూమిని ఆక్రమించడంతో పాటు నిర్మాణాలను జేసీబీతో కూల్చేశారంటూ గచ్చిబౌలి పీఎసలో 2016లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ-1గా కొండల్ రెడ్డి, ఏ-2గా ఈ.లక్ష్మయ్య, ఏ-3గా రేవంత్ రెడ్డిని చేర్చారు.

# 'స్థానిక' ఎన్నికల కోసమే రైతు భరోసా

**- ఎకరాకు రూ.15 వేలు ఇస్తామన్న హామీ ఏమైంది? - రైతుల విషయంలో కాంగ్రెస్‌ది మొసలి కన్నీరు**

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శ**



**హైదరాబాద్, జూలై 17:** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే కాంగ్రెస్ ప్రభు త్వం రైతుభరోసా నిధులు విడుదల చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్ర రైతాంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తోందని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చాక 19నెలలు రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు వారి శ్రేయస్సు గురించి మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కిసాన్‌మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశంలో రాంచందర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఇస్తామన్న హామీ ఏమైంది? ధరణిని భూభారతిగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరిన్ని సమస్యలు తెచ్చిపెట్టింది. అనేకమంది రైతులు రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలిచ్చే పరిస్థితి లేదు. రిటైరైన ఉద్యోగులకు ప్రయోజనాలు అంద డం లేదు" అని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చ్చేస లక్ష్యంతో మార్కెటింగ్, రుణ సదుపాయాలు కల్పిస్తోందని చెప్పారు. కేంద్రం వైఖరి కారణంగానే యూరియా కొరత ఏర్పడిందంటూ రాష్ట్ర ప్రభుత్వం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. గుజరాత్‌లో రైతు ఉద్యమాలు కేంద్రంగా భారతీయ కిసాన్ సంఘ్ పనిచేసి, బీజేపీ గెలుపునకు మూల స్తంభంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోనూ కిసాన్‌మోర్చా రైతులతో మమే కం కావాలని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను వివరించాలని పిలుపునిచ్చారు.

**ఇంజనీరింగ్ యాజమాన్య కోటా సీట్ల భర్తీకి షెడ్యూల్**

రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో యాజమాన్య కోటా సీట్ల భర్తీకి ఉన్నత విద్యామండలి గురువారం షెడ్యూల్ ప్రకటించింది. ఈనెల 19 నుంచి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమవుతుండగా.. ఆగస్టు 10 వరకు సీట్ల భర్తీ చేసుకునే అవకాశం కల్పించింది. అర్హత, ఎంపిక విధానానికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేశామని మండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి కోరారు. మరిన్ని వివరాల కోసం కళాశాలల అధికారిక వెబ్‌సైట్ సందర్శించాలని సూచించారు. కాగా, ప్రైవేటు కాలేజీల్లో 70శాతం సీట్లను ప్రతిభ ఆధారంగా భర్తీ చేస్తుండగా, మిగతా 30శాతం సీట్లను యాజమాన్య కోటా ద్వారా భర్తీ చేస్తారు.

### ఏటేటా తెలంగాణలో ధాన్యం దిగుబడి వృద్ధి

**ఎఫ్‌సీఐ సలహా కమిటీ చైర్‌పర్సన్‌గా డీకే అరుణ బాధ్యతల స్వీకరణ**

**హైదరాబాద్, జూలై 17**



తెలంగాణలో ఏడాదికేడాది ధాన్యం దిగుబడితోపాటు సేకరణ గణనీయంగా పెరుగుతుండటంతో గోదాముల నిల్వ సామర్థ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) సలహా కమిటీ చైర్ పర్సన్ డీకే అరుణ చెప్పారు. బియ్యం నిల్వకు అవసరమైనచోట గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని హాకా భవన్‌లోని ఎఫ్‌సీఐ కార్యాలయంలో గురువారం ఆమె ఎఫ్‌సీఐ సలహా కమిటీ చైర్ పర్సన్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులు, అధికారులతో చర్చించిన అనంత రం డీకే అరుణ మాట్లాడుతూ ఎఫ్‌సీఐలోని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించి సంస్థ మరింత బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

# హరీశ్ వాదనలో పస లేదు

## మహేషకుమార్‌గౌడ్



**హైదరాబాద్, జూలై 17:** "ఢిల్లీలోని జలశక్తి కార్యాలయంలో జరిగిన ఏపీ, తెలంగాణ సీఎంల సమావేశంలో ఏయే అంశాలపై మాట్లాడింది.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ వెల్లడించినా.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి మరీ చెప్పినా బీఆర్ఎస్ నేత హరీశ్ రావు మెదడుకు ఎక్కలేదు. ఆయన ఆరడుగులు పెరిగాడే కానీ.. మెదడును అరంగుళం కూడా పెంచుకోలేదు. అడ్డగోలు వాదనలు, అర్థంలేని తర్కం చేస్తూ తెలంగాణ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నడు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడగానే.. ఏదో ఒకటి మాట్లాడి ఉనికి చాటుకోవాలనే తపనే తప్ప.. రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆయనకు పట్టింపు లేదు" అంటూ టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్ ధ్వజమెత్తారు. హరీశ్ వాదనల్లో పసే లేదని గురువారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి అసెంబ్లీలో చర్చిద్దాం రండి అంటూ సీఎం రేవంత్‌రెడ్డి.. కేసీఆర్‌కు సవాల్ విసిరితే అటునుంచి స్పందన ఏదని ప్రశ్నించారు. ప్రెస్‌మీట్లు పెట్టి కోడిగుడ్డుపై ఈకలు పీకాలని చూస్తే ప్రజలు నమ్మబోరని ఆయన అన్నారు.

### స్వచ్ఛ సర్వేక్షణ్‌లో

## హైదరాబాద్ ఘనత

**ఢిల్లీలో అవార్డు స్వీకరించిన అధికారులు**

**సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు మొదటి ర్యాంకు**

**హైదరాబాద్ జూలై 17:** స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో 10 లక్షలకుపైగా జనాభా గల నగరాల కేటగిరీలో హైదరాబాద్ జాతీయస్థాయిలో ఆరో ర్యాంకు సాధించింది. సర్వే ప్రారంభించిన తొమ్మిదేళ్లలో ఇంత మెరుగైన ర్యాంకు సాధించడం ఇదే ప్రథమం. వ్యర్థాల రహిత నగరం కేటగిరీలో భాగ్యనగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ దక్కింది. గతేడాది తొమ్మిదో ర్యాంకు, ఫైవ్ స్టార్ ర్యాంకు రాగా.. ఈ సారి మెరుగైన ర్యాంకు, స్టార్ రేటింగ్ దక్కాయి. గురువారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాలశాఖ మంత్రి మనోహర్‌లాల్ చేతుల మీదుగా పురపాలక శాఖ కార్యదర్శి కే ఇలంబరిది, జీహెచ్ఎంసీ కమిషనర్ ఎంవీ కర్ణన్ అవార్డు అందుకున్నారు. పారిశుధ్య నిర్వహణలో దేశంలోని మొత్తం 58 కంటోన్మెంట్లలో సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు మొదటి ర్యాంకు దక్కింది. పారిశుధ్య నిర్వహణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ఉత్తమ పనితీరుకుగాను ప్రత్యేక కేటగిరీ కింద ఈ అవార్డు దక్కింది. దేశంలోనే అత్యంత స్వచ్ఛ నగరంగా అహ్మదాబాద్ నిలిచింది.

## 40మంది విద్యార్థినులకు అస్వస్థత..

**జగిత్యాల జిల్లాలో ఘటన**

జగిత్యాలరూరల్, జూలై 17:
జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల హాస్టల్‌లో కల్తీ ఆహారంతో 40 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థినులకు బుధవారం రాత్రి భోజనంలో చికెన్ కర్రీ వడ్డించారు. అందులో కారం, మసాలా ఎక్కువకావడంతో జీర్ణంకాక కడుపు నొప్పి, అజీర్ణ సమస్యలతో విద్యార్థినులు వాంతులు చేసుకున్నట్లు జగిత్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ తెలిపారు. ఆయనతోపాటు ఉప వైద్యాధికారి శ్రీనివాస్ హాస్టల్‌లో అస్వస్థతకు గురైన విద్యార్థినులకు వైద్య శిబిరం నిర్వహించి చికిత్స అందించడంతో విద్యార్థినుల ఆరోగ్యం మెరుగుపడింది. మరో ఆరుగురు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వారిని జగిత్యాలలోని ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ సత్యప్రసాద్ ఆస్పత్రిలో విద్యార్థినులను పరామర్శించారు.



# గోదావరి నీటిని ఆంధ్రకు ధరదత్తం

- తెలంగాణ హక్కులను కాలరాస్తున్న ముఖ్యమంత్రి...
- ఢిల్లీ మీటింగ్ లో మొదట చర్చించిందే బనకచర్ల మీద
- గోదావరి జలాలను చంద్రబాబుకు గిఫ్ట్ గా ఇచ్చిండు
- బనకచర్ల, బీసీ రిజర్వేషన్ల మీద ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత






**తోవ్వ, హైదరాబాద్ జులై 17**

రేవంత్ రెడ్డి తెలంగాణ హక్కులను కాలరాస్తున్నాడని.. ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి గోదావరి నీళ్లను చంద్రబాబు గిఫ్ట్ గా ఇచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, ఢిల్లీ మీటింగ్ లో బనకచర్లపై అసలు చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో మొదట చర్చ జరిగిందే బనకచర్ల మీద అని తనకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. రేవంత్ రెడ్డి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి అని, తెలంగాణ హక్కులను కాలరాస్తోన్న ఆయనకు పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తన స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీ, ఉద్యోగం కాంగ్రెస్ లో అని సీఎం చెప్తుంటారని.. ఇంకా కాలేజీలోనే ఉన్నాననుకొని చంద్రబాబుకు గోదావరి నీళ్లను కట్టబెట్టారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో శాలువాలు కప్పుకొని సన్మానం చేయించుకొని రేవంత్ రెడ్డి బలికా బక్రా అయ్యారని.. ఆయన ఏం అయినా నష్టం లేదు కాని ఇక్కడ బలి అయ్యేది తెలంగాణ ప్రయోజనాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ మీటింగ్ లో నాలుగు విజయాలు సాధించానని రేవంత్ చెప్పుకుంటున్నారని.. అందులో ఏ ఒక్క అంశం కూడా కొత్తది కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయని.. కేఆర్ఎంబీ ఏపీలో ఉండాలన్నది విభజన చట్టంలోనే ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలంగాణలోని తుపాకులగూడెం నుంచి నదుల అనుసంధానం చేపడితే రెండు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మేఘా ఇంజనీరింగ్ కంపెనీ ఇచ్చే కమీషన్ల కోసమే రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ సద్దిమోస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ జాగృతి పక్షాన న్యాయపోరాటం చేసి బనకచర్లను ఆపితీరుతామన్నారు. బనకచర్లపై చర్చించేందుకు ఢిల్లీకే వెళ్లనని చెప్పిన రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్ అఫీషియల్ మీటింగ్ కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. చంద్రబాబు ఎజెండాలో భాగంగానే రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం బనకచర్లపై సరైన రీతిలో చర్యలు తీసుకోకుంటే కలిసివచ్చే పక్షాలతో ఢిల్లీలో పోరాటం చేస్తామన్నారు. ఈనెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని.. బనకచర్లతో పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గుగని కార్మికుడని, ఆయనకు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. ఒక ఎమ్మెల్సీని జనాభా లెక్కల నుంచి తీసేశానని.. ఆయన ఎవరో తనకు తెలియదన్నారు. ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిందన్నారు

## మున్సిపాలిటీ పరిధిలో ఫాగింగ్ చేపట్టాలి




**తొవ్వ, కేసముద్రం, జూలై 17** :మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలలో దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ని మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్ కు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మెమో రండం ఇవ్వనైనది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ వర్షాకాల సీజన్ నేపథ్యంలో విలీన గ్రామాలలో దోమలు స్వైరా విహారం చేస్తున్నాయన్నారు. దీంతో పగలైనా రాత్రి అయినా కంటిమీద కునుకు లేకుండా పోతుందన్నారు. దోమల వలన ప్రజలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి తక్షణమే దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని, సైడ్ కాలువలలో ఆయిల్ బాల్స్ వేయించాలని, పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు జన్ను రాజేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెరుమాండ్ల జగన్నాథం వర్ధంతి



**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి జులై17:**

స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న ఇరువురు పెరుమాండ్ల జగన్నాథం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ... జగన్నాథం పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఎన్నో పోరాటాలకు రూపకల్పన చేశారు. ప్రతి కార్యకర్త విషయంలో సానుకూలంగా స్పందించి సమస్యలు తెలుసుకుని మెరుగైన పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయడం ఆయన నైజం. ఆయన ఆశయాలను కొనసాగింపు చేయడంలో ప్రతి ఒక్కరూ సైనికులుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండా వేంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిపై గర్జించిన ఆదివాసీ గిరిజనం

**మణుగూరు మండల కేంద్రంగా ఆదివాసుల రాస్తారోకో**

**తీర్లపురం గ్రాములో సింగరేణి చేస్తున్న భూ సేకరణ రద్దు చెయ్యాలి**

**తోవ్వ,భద్రాద్రి, జులై 17**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంగా గురువారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక గిరిజనులుతో సురక్ష బస్టాండ్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రధాన రహదారిపై ఆదివాసీ సమస్యలపై రాస్తారోకో చేపట్టారు..ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరావు మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియా మణుగూరు మండలం లో సింగరేణి సంస్థ పూర్తిగా ఆదివాసీ చట్టలకు వ్యతిరేకంగా భూసేకరణ చేస్తున్నారని. పీసా చట్టం లో ఉన్న గ్రామసభ అనుమతి లేకుండా భూసేకరణ చేయాలని రెవెన్యూ, సింగరేణి సంస్థ చూస్తున్నారని దీనిని మేము మా సంఘం ద్వారా వ్యతిరేకిస్తున్నమన్నారు. ఒకవేళ మా ఆదివాసులు సింగరేణి సంస్థ వరకు భూములు ఇవ్వాలని అంటే వారికి ఎకరాకు 50 లక్షల రూపాయల నష్టపరిహారం మరియు %=ఉ =% ప్యాకేజీ శాశ్వత ఉద్యోగం కల్పించాలి. అలాగే మణుగూరు మండలంలో 1/70 చట్టం నిరుగారిపోతుంది. ఇక్కడ 1/70 చట్టానికి విరుద్ధంగా రోజురోజుకి బహుళ అంతస్తులు వ్యాపార సముదాయాలు ఇచ్చిన విధిగా పెరిగిపోతున్నాయి దీనిపై తాసిల్దార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించవద్దు ఇది మా ఆదివాసి చట్టాలకు పూర్తిగా విరుద్ధం ఒకవేళ మంజూరు చేసినట్లయితే దీనిపై న్యాయ పోరాటం చేస్తాం. బి టి పి ఎస్ మరియు ఐటిసి సంస్థలలో స్థానిక ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సమత జడ్జిమెంట్ను అమలు చేయాలి. ఏజెన్సీ ఏరియాలో 29 శాఖలను కలుపుతూ ఉన్న %+. రా. వీం. చీశీ%. 03 స్థానంలో ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చి మా ఆదివాసులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలి. మణుగూరు మున్సిపాలిటీ రద్దు చేసి ఆదివాసీ గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ఆదివాసుల అభివృద్ధికి సహకరించాలనిప్రధాన డిమాండ్లుసింగరేణి భూ నిర్వాసితులకు ఎకరానికి 50 లక్షలు రూపాయలు నష్టపరిహారం R&R ప్యాకేజి ఇవ్వాలి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి.భూముల నుండి నిర్వాసితులైన గిరిజనులకు ప్రతి ఎకరాకు ?50 లక్షల నష్టపరిహారం, R&R ప్యాకేజ్ తో పాటు ఇంటికో ఉద్యోగం కల్పించాలి. ది 3-2-1970 తర్వాత ఏజెన్సీ ప్రాంతాల్లో వలస




వచ్చిన గిరిజనేతరుల వ్యాపార సముదయాలను, అన్ని కట్టడాలను తక్షణమే కూల్చేవెయ్యాలి. ఏజెన్సీ ఏరియాలో ఇందిరామ్మ ఇళ్ల పంపిణీలో గిరిజనేతరులకు ప్రాధాన్యం ఇవ్వవద్దు.మణుగూరు మున్సిపాలిటీ రద్దు చేసి, గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చెయ్యాలి. %దీూూ% మణుగూరు, %ుఙ% సారపాక లలో స్థానిక ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు కలిపించాలి, సమతా జడ్జెంట్ ను అమలు చెయ్యాలి.ఏజెన్సీ ప్రాంతంలో 29 శాఖల సమన్వయంతో కూడిన%+.రా.వీం. చీశీ%.03 బదులుగా, ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చెయ్యాలి.అనే డీమాండ్స్ తో ర్యాలీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈసాల సురేష్, రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు,భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వాగుబోయిన చంద్రయ్య దొర, జిల్లా కార్యదర్శి వాగుబోయిన శ్రీను, మహిళా కార్యదర్శి చింతం చంద్రకళ ఖమ్మం జిల్లా కార్యదర్శి సాంబశివరావు, మణుగూరు డివిజన్ తూర్రం రవి, సోలం వెంకటరమణ, మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరి శంకర్, ప్రధాన కార్యదర్శి మడి రమేష్, ఉపా అధ్యక్షులు కొంద్రు నాగేందర్, తీర్లాపురం గ్రామస్తులు, పెద్దలు మహిళలు, కరకగూడేం మండల అధ్యక్షులు చందా రామ కృష్ణ, దుమ్ము గూడెం మండలం అధ్యక్షులు కుర్సం రవి, %ూూూ% నాయకులు సింగ రవి బాబు, పోలేబోయిన అచ్చయ్య, పద్దం సూర్య నారాయణ పాల్గొన్నారు.

## కూరగాయలు, పండ్లు, మాంసాహారాలు ఒకే చోట లభించాలి

## - ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్



**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి జులై17:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న సమీకృత మార్కెట్లో కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చాపలు ఒకే చోట లభించాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ లోని సమీకృత మార్కెట్ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...మహబూబాబాద్ నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ఉండాలని సంకల్పం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ దిన దిన అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజిటబుల్, నాన్ వెజ్, పండ్ల మార్కెట్ ను అతి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయా నిర్మాణ పనులను వేగవంతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మార్కెట్ నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## రాచకొండ పోలీస్ కమిషనరేట్ పోలీసుల ఎదుట

# మావోయిస్టు పార్టీకి చెందిన ఇరువురు మావోయిస్టులు

**తొవ్వ : 17 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**

పూర్తి వివరాల్లోకి వెళితే నిషేధిత CPIమావోయిస్టు పార్టీకి చెందిన ఇరువురు సీనియర్ అజ్ఞాత నాయకులు 1) మాల సంజీవ్ ఏ లెంగు దాదా, సెక్రటేరియట్ మెంబెర్ DKSZC, 2)పెరుగుల పార్వతి బొంతల పార్వతి ఏ దీనా, స్టేట్ కమిటీ మెంబెర్ - DKSZC, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పోలీసుల ఎదుట జన జీవన స్రవంతిలో కలవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు మరియు జన జీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, రాచకొండ పోలీస్ కమిషనర్ ఎదుట జన జీవన స్రవంతిలో కలిసినారు.





# భద్రతపై మహిళలకు భరోసా కల్పించడం కోసం షీటీం ఏర్పాటు

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.




**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూలై, 17:** నర్సంపేట డివిజన్ పరిధిలోని మహిళలు, విధ్యార్థులకు భద్రతపై భరోసాకల్పించడంలో భాగంగా నర్సంపేటలో ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. నర్సంపేట డివిజన్ పరిధిలో మహిళల భద్రత కోసం నర్సంపేట పట్టణ కేంద్రంలో పోలీస్ సిబ్బంది నివాస సముదాలప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం కార్యాలయాన్ని వరంగల్ లాంఛనంగా ప్రారంభించగా. నర్సంపేట షీ టీం విభాగం తొలి ఎస్.ఐగా నియమించబడిన స్వాతిని పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా నర్సంపేట నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీంవిభాగంనిర్వహించాల్సిసన విధులపై షీ టీం ఏసిపి సదయ్య పోలీస్ కమిషనర్‌కు వివరించగా, మహిళ, కాలేజీ,పాఠశాల విధ్యార్థుల భద్రత కోసం షీ టీం తరుపున కాలేజీ విధ్యార్థులు అకతాయిల నుండి తమకు తాము రక్షించుకొనేందుగాను షీ టీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫేన్స్‌లోభాగంవిద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ అందించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ వేగంగా అభివృద్ది చెందుతున్న నర్సంపేట పట్టణంలో పదుల సంఖ్యల ఉన్నత విద్యకు సంబంధించిన కళాశాలతో పాటు, చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో వివిధ అవసరాల కొసం నర్సంపేట నగరానికి వచ్చి పోయే మహిళలతో పాటు స్థానిక మహిళలు, విద్యార్థులకు భద్రత కల్పించడం కోసమే నర్సంపేటలో షీ టీం విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం మూడు షీ టీంలు పనిచేస్తున్నాయని. ఎవరైన ఆకతాయిలు మహిళలను వేధించిన, ల్కెంగిక వేధింపులు గురిచేసిన తక్షణమే నర్సంపేట టీం విభాగం ఫోన్ నంబర్ 8712552326 సమాచారం అందించాల్సి వుంటుందని. నర్సంపేటలో ఏర్పాటు చేసినట్లే రాబోవు రోజుల్లో జనగామ జిల్లా కేంద్రంలోను షీ టీంను ఎర్పాటు చేయడం జరుగుతుందని. అదే విధంగా అవకాశాన్ని బట్టి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరిన్ని షీ టీం బృందాలను ఎర్పాటుచేయడంజరుగుతుందని. ఈ కార్యక్రమ ములో ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, నర్సంపేట,షీ టీం ఏసిపిలు రవీందర్ రెడ్డి, సదయ్య, వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీం ఇన్స్‌స్పెక్టర్ సుజాత, నర్సంపేట ఇన్స్‌స్పెక్టర్ రఘు, దుగ్గొండి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సాయిరమణ, నర్సంపేట డివిజన్ ఎస్.ఐలు ఇతర పోలీస్‌సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

**నర్సంపేట, ఖానాపూర్, దుగ్గొండి పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి.**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం నర్సంపేట డివిజన్ పరిధిలోని నర్సంపేట,దుగ్గొండి, ఖానాపూర్ పోలీస్ స్టేషన్లతో పాటు, నర్సంపేట ఏసిపి, దుగ్గొండి సర్కిల్ పోలీస్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్బంగా స్టేషన్ అధికారులు పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ పనీతీరూ, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.

# సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ - అభివృద్ధిలో ప్రజలు పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలి**

**- 115 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత**



**తోవ్వ, నెల్లికుదురు, జూలై 17**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన పేదలకు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయా మండలాల లబ్ధిదారులతోపాటు నెల్లికుదురు మండలానికి చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ లతో కలిసి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు అనేకమంది పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామన్నారు. అంతేకాకుండా ఇటీవల నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు అర్హులైన పేదలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సన్న బియ్యం, పంపిణీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, 10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్తప్రజలలోకి తీసుకువెళ్లి వచ్చే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా ప్రతి గ్రామంలో ఎగిరే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, జిల్లాయువజన నేత ఆకుతోట సతీష్, నాయకులు కొప్పు శ్రీను, తుప్పతూరి రాజు, ఈసంపల్లి వెంకటేష్, బొమ్మోజు అనిల్, బొల్లులింగమూర్తి తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

**- సైడ్ కాలవాలపై, బోరు బావులు దగ్గర బ్లీచింగ్ చల్లాలి - స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేయాలి**

**- కార్యదర్శులు గ్రామాల్లోనే ఉంటూ పర్యవేక్షణ చేయాలి - మండల ప్రజా పరిషత్ అధికారి, వీరబాబు**



**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి, జూలై 17**

వర్షాకాలం ఆరంభమైన తరుణంలో గ్రామాల్లో డయేరియా జ్వరాలు వాంతులు ప్రబలకుండా చర్యలు తీసుకునే విధంగా గ్రామ సెక్రటరీలు ఉండాలని ఎంపీడీవో వీరబాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో తొవ్వ ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికే పెద్దలకు చిన్న పిల్లలకు జ్వరాలు వాంతులు విరోచనాలు అవుతున్నట్లు సమాచారం వచ్చిందని కార్యదర్శులను వెంటనే ఆయా గ్రామాలకు పంపి పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి బ్లీచింగ్ చల్లించడం జరిగిందని తెలిపారు. కార్యదర్శులు ప్రతిరోజు గ్రామాల్లో ప్రతి వీధి వీధి తిరిగి మురికి కాలువలు ఉన్నచోట పరిశుభ్రంగా ఉంచి బ్లీచింగ్ చల్లాలని చేత బావుల్లో బ్లీచింగ్ క్లోరినేషన్ చేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. వర్షాకాలంలో సహజంగా వాంతులు విరోచనాలు జ్వరాలు సీజనల్ వ్యాధులుగా వస్తుంటాయని అవి కూడా ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకొని పిహెచ్సి సెంటర్లోని డాక్టర్లను గ్రామాల్లో పర్యవేక్షణ చేయించి వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ పరంగా కార్యదర్శులు స్పందించకపోతే వెంటనే తనకు ఫోన్ చేయవలసిందిగా ఆయా గ్రామాల ప్రజలను కోరారు. స్పెషల్ ఆఫీసర్లు కూడా గ్రామాల్లో పర్యటించి కార్యదర్శులకు సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. ఏఎన్ఎంలు ఆశాలు ప్రతిరోజు ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. బోరు బావులు చేత బావులు దగ్గర క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. ఈ వర్షాకాలంలో కూరగాయలతోటి భోజనాలు చేయటం మంచిదని నాన్ వెజ్ (మాంసాహారం) భుజించు కుండా) తినకుండా ఉండుట మంచిదని ఆయన అన్నారు. కాచి వడపోసిన మంచినీటినే త్రాగాలని ఆయా గ్రామాల ప్రజలను కోరారు. గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామాల్లో ఎప్పటికప్పుడు దండోరా ఏపిస్తూ ప్రజలు కాచి వడపోసిన నీటిని తాగాలని తెలపాలని అన్నారు. ఆహార పదార్థాలు కూడా ఏపూటకు ఆ పూట వండుకొని భుజించాలని తెలిపారు. పెన్షన్ దారులు మూడు నెలల లోపు తీసుకోవాలని లేకుంటే పెన్షన్ రద్దయిపోతుందని తెలిపారు. పెన్షన్ దారుడు అందుబాటులో లేకపోతే కుటుంబ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శికి, తన దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. గ్రామాల్లో వీధి దీపాలు వెలిగేట్లు చూడాలని కార్యదర్శులకు సూచించారు.

## హైదరాబాద్‌లో దంచి కొడుతున్న వాన

**తొవ్వ : 17 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



సడన్గా కురుస్తున్న వర్షంవల్ల ఒక్కసారిగా మారిన వాతావరణం. హైదరాబాద్ తో పాటు మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ నగరంలో పలు ప్రాంతాల్లో పవర్ కట్స్ అయ్యాయి.వర్షం కురిసినప్పుడల్లా అంధకారం తప్పట్లేదంటూ నగరవాసుల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**యాదాద్రి జిల్లా:వలిగొండబీ తోవ్వ ప్రతినిథి: జులై 17**



వలి గొండ మండలంలోని వెలువర్తి ,మొగిలిపాక, కేర్చిపల్లి,పులిగిల్ల , కంచనపల్లి, దాసిరెడ్డిగూడెం గ్రామాలలో ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి సానిటేషన్, ఉపాధి హామీ పనులు మరియు ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పరిశీలన చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవెల్ నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తెలియజేయనైనది. ఉపాధి హామీలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం మరియు ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించనైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీ.నరేందర్,జే.సైదులు, పి. స్నేహలత,వీ. మత్స్యగిరి,బి.పావని, ఎం.సరిత పాల్గొన్నారు.

## ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై,17:** వరంగల్ జిల్లా ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా రికార్డులను పరిశీలించడం జరిగింది., పరిసరాల పరిశుభ్రత, కేసుల వివరాలు మరియు సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రామన్న, ఖానాపూర్ ఎస్ఐ సిహెచ్ రఘుపతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలి**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నేత హలావత్ లింగ్య**




**తొవ్వ, మహబూబాబాద్, జులై 17:** ఉద్యమంలో చురుగ్గా పాల్గన్న వామపక్ష నాయకులు, ఆర్టీసీ కార్మికులు, కార్మిక ఇతర సంఘాలు వారిపై అక్రమంగా పెట్టిన కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని కేసులు ఎత్తివేయాలని గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసాయిరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత హలావత్ లింగ్యా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నాడు ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ 50 రోజులపాటు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే వారికి మద్దతుగా నిలిచిన వామపక్ష నేతలు, కార్యకర్తలపై పెట్టిన కేసులను నిర్ద్వంద్వంగా ఎత్తివేయాలని ద్వజమెత్తారు. ఆర్టీసీ కార్మికుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుంటే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ హయాంలో అక్రమ కేసులు పెట్టారన్నారు. 50 రోజులపాటు పెద్ద ఎత్తున ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా ఉద్యమం చేశామన్నారు. వామపక్షాల ఉద్యమాలతో కేసీఆర్ మెడల్ వంచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీ డిమాండ్లు పరిష్కరించడంలో వాముపక్షాలదే విజయమన్నారు. నాడు పెట్టిన అక్రమ కేసులను కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి తెలంగాణలో ఉన్న ఉద్యమకారులు, అందరితో పాటు వామపక్ష నేతలు, కార్మికులపై పెట్టిన అక్రమ కేసులు అన్నింటినీ ఎత్తివేయాలని కోరారు. వీరితో పాటు సీపీఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, సమ్మెట రాజమౌళి, జగ్గన్న, నాగయ్య, రమాదేవి శ్రీలత హాజరైనారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి


**యాదాద్రి జిల్లా:రామన్నపేట : తోవ్వ ప్రతినిధి: జులై 17**




ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి భీమ్ సింగ్. కమిషనర్ సూచనల మేరకు సందర్శించారు. అధ్యాపక బృందా నికి మరియు విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో భీమ్ సింగ్ ప్రభుత్వ కళాశాలలను ఏ విధంగా బలోపేతం చేయాలి అని, కళాశాలలో ప్రవేశాల సంఖ్యను పెంచే అన్ని రకాల వనరులను వినియోగించుకోవాలని వివరించారు. తర్వాత అధ్యాపకులకు మరియు విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ తమ గ్రామాల నుండి రామన్నపేట పట్టణానికి బస్సులు లేవని అధికారికి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రసూనాదేవి, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జనంపల్లి గురుకుల పాఠశాలను ఆకస్మిక సందర్శించిన లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్

**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: జూలై 17**



రామన్నపేట మండలంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ లో భాగంగా లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.రాజు సమక్షంలో విద్యార్థులకి కల్పించే భోజన సదుపాయాన్ని ప్రిన్సిపాల్ సమక్షంలో పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత, వంట గది, మరుగుదొడ్లు, ఇతర వసతులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి న్యాయ సేవా అధికార సంస్థ ఉపయోగం, వినియోగం, సమస్యలు ఉంటే లీగల్ టీమ్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 17**

రామన్నపేట మండలంలో గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశం ఆనగంటి నగేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికిజల్లెల పెంటయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల గ్రామాల్లో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధ్యయనం చేసి వారికి అండగా పోరాటం చేయాలని అన్నారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి ప్రజలను ఓటు సరుకుగా మార్చుకొని గద్దెనెక్కి ప్రభుత్వాలు ప్రజల్ని మోసగిస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరల భారంతో మోయలేని ఖర్చులతో, చేసిన పనికి కనీస కూలీ అందక ప్రజల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందాన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తూ నిబద్ధతగా నిజాయితీగా పోరాడే సిపిఎం పార్టీ మాత్రమే ప్రజలకు ప్రత్యామ్నాయమని తెలిపారు. గత కాలం నుండి సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని ప్రతి సమస్యకు పోరాటమే మార్గం తప్ప వేరేది కాదని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య వైశాల్యాలు పెంచుతూ మత ఉన్మాద ధోరణితో గ్రామీణ ప్రాంతాల్లో ముందుకొస్తుందని బిజెపి విష బీజాన్ని నిలువరించేందుకు సిపిఎం కార్యకర్తలు మరింత కృషి చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం గెలుపు కోసం కార్యదీక్షతో పనిచేయాలని, ప్రజల్లో సిపిఎం పట్ల అమితమైన నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, మూషం నరహరి, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, గ్రామాల శాఖా కార్యదర్శులు కొమ్ము అంజమ్మ,జోగుల ధనలక్ష్మి, గంటెపాక శివకుమార్, కునూరు మల్లేశం,గోగు లింగస్వామి, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు, పావిరాల మత్స్యగిరి,గంగాదేవి మల్లేష్, దోమలపల్లి నరసింహ, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, కంబాలపల్లి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి

# అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

**- అభివృద్ధిలో ప్రజలు పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలి**

**- 115 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత**

**తోవ్వ, నెల్లికుదురు, జూలై 17**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన పేదలకు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయా మండలాల లబ్ధిదారులతోపాటు నెల్లికుదురు మండలానికి చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ లతో కలిసి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు అనేకమంది పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామన్నారు. అంతేకాకుండా ఇటీవల నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు అర్హులైన పేదలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సన్న బియ్యం, పంపిణీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, 10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం



అన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్తప్రజలలోకి తీసుకువెళ్లి వచ్చే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా ప్రతి గ్రామంలో ఎగిరే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, జిల్లాయువజన నేత ఆకుతోట సతీష్, నాయకులు కొప్పు శ్రీను, తుప్పతూరి రాజు, ఈసంపల్లి వెంకటేష్, బొమ్మోజు అనిల్, బొల్లులింగమూర్తి తదితరులు ఉన్నారు.

# నారాయణపురం గ్రామం భూసమస్యను పరిష్కరించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కి రైతుల వినతి

**తొవ్వ ,కేసముద్రం, జూలై 17:** నారాయణపురం గ్రామ భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా గ్రామము 1959 సంవత్సరంలోని జీవో నెంబర్ 2384 ప్రకారం నారాయణపురం గ్రామంలోని 1827 ఎకరాల వ్యవసాయ భూములను 2021 ఫిబ్రవరిలో సిసిఎల్ రెవెన్యూ పట్టా భూములుగా పేర్కొనడం జరిగిందని, అనంతరం 2021 జూన్ నెలలో ఆరు రెవిన్యూ టీముల ద్వారా ఎంజాయ్మెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1633 ఎకరాలు సాగు భూమిగా తేల్చారు. ఈమెరకు 633 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు. అనంతరం 2025 ఫిబ్రవరిలో రెవెన్యూ సర్వే బృందాలు మరోసారి క్షేత్రస్థాయిలో ఎంజాయ్మెంట్ సర్వే చేశారు కానీ ఇప్పటివరకు వివరాలు ప్రచురించలేదు. ఎంజాయ్ మెంట్ సర్వేలో లేని భూములు రైతులకు సుమారు 80 ఎకరాలు పట్టాదారు పాస్ పుస్తకాలు రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇవ్వడం జరిగింది వీటిని తక్షణమే రద్దు చేయాలి. టీఎం 33 మాడ్యూల్లో ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం 145 దరఖాస్తులు 2022 నుండి పెండింగ్లో ఉన్నవి ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో నెంబర్ 94 ప్రకారం రైతు పేరు అడవి మరియు తండ్రి పేరు అడవి అనే పదాలను వెంటనే తొలగించి అక్కడ పట్టాదారు పేరు అతని తండ్రి పేరు వచ్చే విధంగా మార్పు చేయాలని ఆదేశాలు ఇచ్చారు అయినను మరికొంతమంది రైతుల పేర్లు అడవిగానే ఉన్నవి. ఇప్పటి వరకైనా మా గ్రామ సమస్యను పరిష్కరించి



ఎనిమిది ఏండ్లుగా పంట రుణాలు ,రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, తదితరు ప్రభుత్వ పథకాలు అందకుండా సుమారు రూ .15 కోట్ల విలువైన పథకాలను నష్టపోయామని ఆవేదన వెలిబుచ్చారు. తమరి చొరవుతో మా గ్రామానికి నూతన పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి మాకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ ను గ్రామ రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పందుల లక్ష్మీపతి, ఎలిమినేటి రవీందర్, మాజీ ఎంపీటీసీ అన్నారపు యాకయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దురుసోజు ప్రతాపచారి, బొబ్బాల వెంకట్ రెడ్డి , బొబ్బాల సంపత్ రెడ్డి, గుగులోత్ నరేష్, మిరియాల నరసింహారెడ్డి, సొంటి రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యగూరి కేశవరెడ్డి, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మనపల్లి రత్నమాచారి, కేతిరి రవీందర్ రెడ్డి, పందుల రామచంద్రు, బానోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు.

**తొవ్వ,కేసముద్రం ,జూలై 17:**కల్వల గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘ సభ్యుడు మరియు పట్టణ ఉపాధ్యక్షులు లింగాల సుదర్శన్ -సతీమణి కీ శే" విజయలక్ష్మి బుధవారం నాడు అకాల మరణం చెందగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు భగవంతుడు ఎల్లవేళలా తోడుండాలని ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం తెలియజేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం. ఈ



కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జంపాల రమేష్, మండల అధ్యక్షులు లింగాల నేతాజీ,కృష్ణమూర్తి,లింగాల నరసయ్య,జంపాల అంజయ్య, రామ్మూర్తి,విక్రం, సుధాకర్,రాము,రాజు, ఉపేందర్, వెంకటేష్,వెంకటేశ్వర్లు,శివ, మరియు సంఘ సభ్యులు,జంపాల లక్ష్మీనారాయణ,లింగాల రమేష్, లింగాల యాకయ్య, నరసయ్య పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నేటి నుండి డే టైంలో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు




**తొవ్వ : 17 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**

వివరాల్లోకి వెళితే మింట్ కాంపౌండ్‌లో స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్.గతంలో రాత్రిపూట డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించేవాళ్ళం అని ఇప్పుడు డే టైంలో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తాం అని తెలిపారు.ఇటీవల మేము డే టైంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టేస్ట్ చేస్తే, స్కూల్ బస్సు డ్రైవర్లు 25 మంది మద్యం సేవించి దొరికారు అని ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

**కరెంటు స్తంభం చుట్టూ ఉన్న చెట్లను వెంటనే తొలగించాలి - లక్ష్మణ్**

**తొవ్వ, జులై 17.సంస్థాన్ నారాయణపూర్ :**



సంస్థాన్ నారాయణపురం మండలంలోని వావిళ్ళపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వాటర్ ప్లాంట్ వద్ద ఉన్న కరెంటు స్తంభం చుట్టూ జిల్లేడు చెట్లు కంప చెట్లు మూసుకు పోయినయ్.వర్షం వచ్చినప్పుడు షార్ట్ సర్క్యూట్ అవుతుంది. దీని దీనివలన చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ సమస్య గురించి గతంలో గ్రామ పంచాయతీ అధికారులకు చెప్పడం జరిగింది.కానీ గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తారు. కరెంటు స్తంభాన్ని చుట్టూరా ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని వాటర్ ప్లాంట్ దగ్గర ఉన్న పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## మురుగు నీటితో ఇబ్బంది పడుతున్న స్కూల్ విద్యార్థులు:

**తొవ్వ,జూలై 17. సంస్థాన్ నారాయణపూర్ :**



సంస్థాన్ నారాయణపురం మండలంలోని వావిళ్ళపల్లి గ్రామంలో నీళ్ల వాటర్ ట్యాంక్ దగ్గర మోరి లో ఉన్న నీరు జమ కావడం జరిగింది. అక్కడ పందుల బెడద అదే విధంగా దోమల బెడద ఉండడం వలన స్కూల్ విద్యార్థులు అక్కడ ఉన్న చుట్టుపక్కన ఉన్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే గ్రామపంచాయతీ అధికారులు ఆక్కడ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం



**తొవ్వ,కేసముద్రం ,జూలై 17:**కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో లక్ష్మినగర్,బ్రహ్మగారి తండా,కిష్టాపురం, జమలాపురం,బీసీ కాలనీ, లచ్చురామ్ నాయక్ తండ కాలనీలలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులతో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.పార్టీలు మరియు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం అని ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి విడతలో కేసముద్రం పట్టణానికి 88 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మహబూబాబాద్ జిల్లా మెంబర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బలు నాయక్, జల్లంపల్లి శ్రీనివాస్,బాధ్య నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్,ఎండీ ఆయుబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,తెరల శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,ఎండీ రషీద్ ఖాన్,మాజీ ఉప సర్పంచ్ రఫీ,ఎండీ తాజోదిన్,అల్లం నిరంజన,బన్నిశెట్టి వెంకటేష్,ఎలందేర్,గొట్టం రమేష్,ముజ్జు షేక్, కోదండ పని,ఎండీ రఫీ,హరి కృష్ణ, ఎండీ సమీర్, ఆగే శ్రీను, సేవల్ శ్రీను,విక్కి,దాస్యం లక్ష్మణ్, ప్రేమ్,సుందర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు,మహిళలుతదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మండల ఎంపీడీవో గా కె .వెంకటేశ్వర్లు.

తొర్రూరు మండల నూతన ఎంపీడీవో గా వెంకటేశ్వర్లు నియామకమైనరు ఇన్నిరోజులు ఇన్చార్జిల పాలనతో పాలన కుంటు పడడంతో పూర్తిస్థాయి ఎంపీడీవోను నియమించాలన్న ప్రజల అభ్యర్థన మేరకు నియామకం జరిగిందని అన్నారు. అసెంబ్లీ ఎలక్షన్ మూమెంట్లో జయశంకర్ భూపాలపల్లి కేటాయించబడిన కే వెంకటేశ్వర్లను పూర్తిస్థాయి ఎంపీడీవో గా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలానికి కేటాయించినట్లు తెలిపారు రేపు తొర్రూర్ మండలంలో బాధ్యతల స్వీకరిస్తారని అన్నారు.

# నిద్రమత్తులో కంప్యూటర్ ఆపరేటర్లు..

**- తహసిల్దార్ కార్యాలయంలో కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు..**

**- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు..**



**నల్గొండ జులై 17**

జిల్లాలో తహసిల్దార్ కార్యాలయాల్లో ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, కుల దృవీకరణ పత్రాలు, రేషన్ కార్డులు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో రెవిన్యూ ఇన్స్పెక్టర్, తహసిల్దారులు పరిశీలించి సంతకాలు చేసినప్పటికీ కంప్యూటర్ ఆపరేటర్ల నిర్లక్ష్యంతో జాప్యం జరుగుతుందని ప్రజలు మండిపడుతున్నారు. జిల్లాలో కొంతమంది కంప్యూటర్ ఆపరేటర్లు విధుల్లో అలసత్వం వహిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన ముందుగా రేషన్ కార్డ్ ప్రామాణికం కావడంతో జిల్లాలో తహసిల్దార్ కార్యాలయంలో రోజురోజుకు దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా పెరుగుతున్నాయి. ఇప్పటికే జిల్లాలో 5 లక్షల 3300 రేషన్ కార్డులు ఉండగా జిల్లాలో ఇంకా కార్డులు పెరగొచ్చని సంబంధించిన అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలుస్తుంది . ఇదిలా ఉండగా ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ నోటిఫికేషన్ వస్తుందనే నేపథ్యంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంక్షేమ పథకాలకు ఆదాయ, కుల ధ్రువీకరణ,రేషన్ కార్డుల తప్పనిసరి అవడంతో తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రజలు ప్రదీక్షనులు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తులను తహసిల్దారులు పరిశీలించినప్పటికీ తొందరగా ఆమోదం లభించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.ఇప్పటికైనా కంప్యూటర్ ఆపరేటర్లు నిద్రమత్తు వదిలి.... విధుల్లో అలసత్వం వహించకుండా జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# 2500 రూపాయల కోసం వెయిటింగ్..

**- మహాలక్ష్మి అమలుపై మహిళలు ఆశలు..**

**- స్కీమ్ ప్రారంభం కోసం ఆసక్తిగా ఎదురుచూపులు..**

**- పథకం అమలుకు లెక్కలు తీస్తున్న అధికారులు..**




**నల్గొండ,జులై 17**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తుంది. ఇప్పటికే రైతు భరోసా నిధులు 9 వేల కోట్ల రూపాయలు విడుదల చేయడం,సన్న బియ్యం పథకం కార్యక్రమం ప్రారంభించి జనంలో అభిమానాన్ని పెంచుకుంది. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రేషన్ కార్డు కలిగి ఉన్న మహిళలకు నెలకు 2500 రూపాయలు "మహాలక్ష్మి పథకం" ప్రారంభించేందుకు కసరత్తులు చేస్తుంది. ఇప్పటికే అధికారులు లెక్కలు తీశారని విశ్వసనీయ సమాచారం తెలుస్తుంది. నల్లగొండ జిల్లాలో 5 లక్షల 5 వేల తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నాయి. అయితే రేషన్ కార్డు యజమానురాలకు నెల నెల 2500 రూపాయలు జమ చేయనున్నారు. అతి త్వరలోనే ఈ పథకానికి శ్రీకారం చుట్టబోతున్నరని విశ్వసనీయ సమాచారం తెలుస్తుంది. దీంతో జిల్లాలో 4 లక్షల మందికి మహిళలకు లబ్ధి చేకూరనుంది. ఇటీవల మంత్రులు సైతం మహిళలకు మహాలక్ష్మి పథకం అమలు చేస్తామని ఆర్భాటంగా చెప్పారు.... దీంతో జిల్లాలో మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా అందించే సహాయం కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ప్రజా పాలనలో మహాలక్ష్మి సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నామని మహిళలు ఆరోపిస్తున్నారు. పథకం అమలు ఆలస్యం కావడానికి ఆర్థిక బారమని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. మహాలక్ష్మి పథకంలో ఇప్పటికే రెండు కీలకమైన పథకాలను పొందుతున్నారు. టి ఎస్ ఆర్ టి సి మహిళల ఉచిత ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ 500 రూపాయలు పొందుతున్నారు. ఇక మహిళలకు నెలవారీగా 2500 పథకం మాత్రమే మిగిలి ఉంది. అయితే ఇటీవల స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంతో ఈ పథకం కూడా అతి త్వరలోనే మహిళలకు నెలనెలా 2500 సంవత్సరానికి గాను 30 వేల రూపాయలు నేరుగా బ్యాంక్ అకౌంట్లో జమ చేయడానికి స్కీం ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల నుండి వినికిడి వినిపిస్తుంది. ఈ పథకం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ప్రకటించారు.పథకం అతి త్వరలో ప్రారంభించాలని మహిళలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ పథకం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపరిచి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తుందని వారు పేర్కొంటున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ 2500 నెల నెల అందిస్తే మా కుటుంబానికి ఆసరా ఉంటుందని తెలుపుతున్నారు.

## ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్

**హైదరాబాద్, జులై 17**




హైదరాబాద్ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీకి చిక్కారు. డీఈని బదిలీ చేసేందుకు కనకరత్నం రూ. 50వేలు డిమాండ్ చేశారు. సరిగ్గా ఆ లంచం డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ క్రమంలోనే ఎర్రమంజిల్లోని పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. కొన్ని రోజుల క్రితమే ఆయన పదవీ విరమణ చేయగా. ప్రభుత్వం ఆయన పదవీ కాలాన్ని ఏడాది పాటు పొడిగించింది.

## తెలంగాణలో భారీగా తగ్గిన పంట సాగు విస్తీర్ణం

**- ఇప్పటివరకు కేవలం 46% భూముల్లోనే పంట సాగు చేసిన రైతులు..**



**సంగారెడ్డి, జులై 17**

తెలంగాణ రాష్ట్రంలో పంట సాగు విస్తీర్ణం భారీగా తగ్గింది. ఈ సీజన్లో ఇప్పటివరకు కేవలం 46% భూముల్లోనే పంట సాగు చేసిన రైతులు. 132 లక్షల ఎకరాలు సాగు చేయాల్సి ఉండగా, కేవలం 61 లక్షల ఎకరాల్లోనే రైతులు పంట సాగు చేశారని నివేదిక విడుదల చేసిన వ్యవసాయ శాఖ, ప్రధాన పంటైన వరి విస్తీర్ణం 62.78 లక్షల ఎకరాలు కాగా కేవలం 7.78 లక్షల(12.46%) ఎకరాల్లో మాత్రమే సాగు చేసిన రైతులు అధికారులు ప్రభుత్వం కు నివేదిక అందజేశారు. 48.93 లక్షల ఎకరాలు ఉండే పత్తి 38.57 లక్షల ఎకరాల్లో, 6.70 లక్షల ఎకరాలు ఉండే కంది 3.44 లక్షల ఎకరాల్లో, 5.21 లక్షల ఎకరాలు ఉండే మొక్కజొన్న 4.50 లక్షల ఎకరాల్లో, 4.20 లక్షల ఎకరాలు ఉండే సోయాబీన్ 3.31 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు చేసిన రైతులు. వీటితో పాటు పప్పు ధాన్యాలు, నూనె గింజల పంట సాగు కూడా తగ్గిపోయిందని తెలిపిన వ్యవసాయ శాఖ ఊహించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వల్లనే పంట సాగు విస్తీర్ణం తగ్గిందని చెప్తున్నారు అధికారులు.

# రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేస్తాం

**- నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ - కార్మికులపై వేధింపులు మానుకోవాలి**

**- రోజురోజుకు పెరుగుతున్న గ్యాస్ ఏజెన్సీల వేధింపులు - 904/2015 మెమోను రద్దు చేయాలి**



**హైదరాబాద్,జులై 17**

కుకింగ్ గ్యాస్ డెలివరీ కార్మికులను వేధిస్తున్న గ్యాస్ డీలర్లపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేస్తామని తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడంలేదని, ఇకముందు కార్మిక శాఖ అధికారుల భరతం కూడా పడతామని ఆయన పేర్కొన్నారు. గురువారం నాడు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కార్యవర్గము, సలహాదారులు కలిసే ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ అధ్యక్షులు నకిరేకల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 30 వేల మంది గ్యాస్ డెలివరీ వర్కర్స్ వివిధ గ్యాస్ డీలర్ల వద్ద పనిచేస్తున్నారని ఏ ఒక్క గ్యాస్ ట్రేడర్ కూడా కార్మిక శాఖ నిబంధనలు పాటించకుండా వేధిస్తున్నారని చెప్పారు. జీతాలు ఇవ్వడం లేదని, ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించకుండా అన్యాయంగా అక్రమంగా అకారణంగా కార్మికులను తొలగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ సలహాదారులు చామకూర రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక శాఖ అధికారులు పూర్తిగా నిద్రపోతున్నారని అతి త్వరలో కార్మిక శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత మూడు నెలల క్రితం కమిషనర్ ను లిఖితపూర్వకంగా అపాయింట్మెంట్ కోరిన ఇప్పటివరకు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సలహాదారులు కె వి గౌడ్ మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీలు అనేక రకాల వేధింపులకు పాల్పడుతున్నప్పటికీ కార్మికులు ఎంతో శ్రమకోర్చి పని చేస్తున్నారని ఆయన తెలిపారు. గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలు తమకు ఉన్న రాజకీయ, ఆర్థిక బలాన్ని అడ్డుపెట్టుకొని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు యూనియన్ ప్రధాన కార్యదర్శి బుర్ర చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ పిఎఫ్ ఈఎస్ఐలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 904 మెమోను తక్షణమే రద్దు చేయాలని కోరారు. కార్మిక శాఖ అధికారులకు ఈరోజు సమ్మె నోటీసులు ఇస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నరసింగరావు అజయ్ రెడ్డి శ్రీకాంత్ బి రాజశేఖర్ ఎన్ అశోక్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు గెలవాలి

**- ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ అభివృద్ధి చెందాలి**

**- యూత్ కాంగ్రెస్ షాబాద్ మండల ప్రెసిడెంట్,వైస్ ప్రెసిడెంట్ లు నరేందర్,కోట జగదీశ్వర్**



**షాబాద్,జులై 17**

షాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్చ్ సయ్యద్ ఖాలీద్ అహ్మద్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండగల నాగేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రోజున షాబాద్ మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పానుగంటి సురేందర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్బంగా కాంగ్రెస్ అధ్యక్షులు పానుగంటి సురేందర్ మాట్లాడుతు నాగారకుంట గ్రామ యూత్ కాంగ్రెస్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా పార్వతి విజయ్,ఇంకా బూత్ అధ్యక్షులు సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్నుకొని వారికీ నియామకపత్రం అందజేయడం జరిగిందన్నారు.ఈ కమిటీలు విత్ ఐ వై సి యాప్ ద్వారా మండలలోని ప్రతీ గ్రామంలో సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందన్నారు. దీనిద్వారా భవిష్యత్తులో యూత్ కాంగ్రెస్లో లీడర్ గా ఎదగాలన్నా భవిష్యత్తు రాజకీయాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ యువత పోటీ చేసి గెలవాలన్నారు.ఈ కార్యక్రమం లో నాగారకుంట గ్రామం యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ ఈ-చలాన్ వెబ్‌సైట్‌లతో జాగ్రత్త

**- హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక..**

**హైదరాబాద్, జులై 17**

ఆన్‌లైన్‌లో చలామణి అవుతున్న నకిలీ ట్రాఫిక్ ఈ-చలాన్ వెబ్‌సైట్‌ల గురించి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిక జారీ చేశారు, పౌరులు అధికారిక సైట్, **echallan.tspolice.gov.in** ద్వారా మాత్రమే చెల్లింపులు చేయాలని కోరారు. **echallanstspolice.in** వంటి మోసపూరిత వెబ్‌సైట్‌లు చట్టవిరుద్ధమైన చెల్లింపులను అంగీకరిస్తున్నట్లు సమాచారం. ఏదైనా అనధికారిక ప్లాట్‌ఫామ్‌లలో చెల్లింపులు చేయవద్దని పోలీసులు గట్టిగా సలహా ఇస్తున్నారు. ట్రాఫిక్ జరిమానాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ధృవీకరించాలని మరియు ఏదైనా అనుమానాస్పద లేదా నకిలీ వెబ్‌సైట్‌లను హైదరాబాద్ సిటీ పోలీసులకు నివేదించాలని పౌరులను ప్రోత్సహిస్తున్నారు. ఫిర్యాదు చేయడానికి, వ్యక్తులు 1930కి కాల్ చేయవచ్చు. ట్రాఫిక్ జరిమానాలకు సంబంధించిన ఆన్‌లైన్ చెల్లింపు మోసం నుండి ప్రజలను రక్షించడం ఈ హెచ్చరిక లక్ష్యం. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నకిలీ ఇ-చలాన్ వెబ్‌సైట్‌ల పట్ల ప్రజలను అప్రమత్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న చలాన్‌లపై రాయితీలు ఇస్తున్నామని తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, అలాంటి నకిలీ వెబ్‌సైట్‌లు లేదా సందేశాలను నమ్మవద్దని ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వ ప్రసాద్ స్పష్టం చేశారు. నకిలీ ఇ-చలాన్ వెబ్‌సైట్‌లను ఎలా గుర్తించాలి మరియు సురక్షితంగా ఎలా ఉండాలి: అధికారిక వెబ్‌సైట్ మాత్రమే: హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు లేదా తెలంగాణ పోలీసులు అధికారికంగా **https://echallan.tspolice.gov.in** మరియు **https://echallan.parivahan.gov.in** వెబ్‌సైట్‌ల ద్వారానే చలాన్‌లను వసూలు చేస్తారు. ఇతర వెబ్‌సైట్‌లను నమ్మవద్దు. gov.in డొమైన్: ప్రభుత్వ వెబ్‌సైట్‌లు ఎల్లప్పుడూ '**gov.in** తో ముగుస్తాయి. నకిలీ వెబ్‌సైట్‌లు తరచుగా '.in లేదా ఇతర డొమైన్‌లతో ఉంటాయి. లింక్‌ను క్లిక్ చేసే ముందు డొమైన్‌ను జాగ్రత్తగా తనిఖీ చేయండి. ఎస్ఎంఎస్ లింక్‌లు: ట్రాఫిక్ పోలీసులు చలాన్ చెల్లింపు కోసం ఫోన్ నంబర్‌ల నుండి లింక్‌లను, ఏపికే ఫైల్ ను పంపరు. మీకు ఏమైనా సందేశం వస్తే, అది నిజమైన డిపార్ట్‌మెంట్ నుండి వచ్చినదా అని నిర్ధారించుకోవడానికి అందులో ఇంజిన్ నంబర్, ఛాసిస్ నంబర్ వంటి మీ వాహన వివరాలు ఉన్నాయో లేదో తనిఖీ చేయండి. వ్యక్తిగత సమాచారం: నకిలీ వెబ్‌సైట్‌లు మీ బ్యాంక్ ఖాతా నంబర్, ఆధార్ కార్డ్ నంబర్, క్రెడిట్/డెబిట్ కార్డ్ వివరాలు వంటి సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని అడుగుతాయి. అధికారిక వెబ్‌సైట్‌లు సాధారణంగా ఇలాంటి పూర్తి వివరాలను అడగవు. తొందరపాటు చర్యలు వద్దు: 'వెంటనే చెల్లించండి' అని లేదా రాయితీలు ఉన్నాయని చెప్పే సందేశాలను చూసి తొందరపడవద్దు. చలాన్‌ల గురించి ఏదైనా అనుమానం ఉంటే, అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి లేదా హెల్ప్‌లైన్ నంబర్‌లకు కాల్ చేసి ధృవీకరించుకోండి. హెల్ప్‌లైన్ నంబర్లు: ఏవైనా సందేహాలు లేదా స్పష్టత కోసం, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల హెల్ప్‌లైన్ నంబర్‌లు 040-27852772 మరియు 27852721 ని సంప్రదించండి. నకిలీ చలాన్ల ద్వారా జరిగే సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను కోరారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారం కోసం విశ్వసనీయ వేదికలను మాత్రమే అనుసరించాలని సూచించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ..**

**- పంటలకు సాగు కోసం సింగూరు ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల..**

**- పుల్కల్ లోని కెజిబివి ,జూనియర్ కాలేజ్, రెసిడెన్షియల్ పాఠశాలలను తనిఖీ చేసిన మంత్రి..**



**సంగారెడ్డి, జులై 17**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ ,చౌటకూర్, ఆందోల్ మండలాలలో ఖరీఫ్ పంటల సాగు కోసం 100 క్యూసెక్కుల నీటిని గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు లేకున్నప్పటికీ సింగూర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా నియోజకవర్గంలోని ఆయకట్టుకు సాగునీరు అందించడం కోసం ప్రభుత్వం మొదటి విడతలో 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నీటితో ఆయకట్టు పరిధిలోని చెరువుల కుంటలు నింపడంతో పాటు పంటలు సాగు రైతులకు ప్రారంభించినట్లు తెలిపారు . సింగూరు నుండి ఆకట్టుకు నీరు విడుదల కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**పుల్కల్ లోని విద్యాసంస్థలను తనిఖీ చేసిన మంత్రి.**

మండల కేంద్రమైన పుల్కలోని రెసిడెన్షియల్ పాఠశాల, కేజీబీవీపీ పాఠశాల, జూనియర్ కళాశాల, మోడల్ పాఠశాలలను మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థల నుండి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకు న్నారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మర్చనున్నట్లు తెలిపారు. ఆయా విద్యాసంస్థలోని సమస్యలను త్వరలో పరిష్క రించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యాసంస్థల్లో శానిటేషన్ పై దృష్టి పెట్టడంతో పాటు ,సి ఎస్ ఆర్ నిధులతో ఆయా విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

DATE: 18-07-2025 Thovva “e”paper శుక్రవారం

## పాలకుర్తిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ ...



**తొవ్వ .పాలకుర్తి ,జులై 17:**
పాలకుర్తిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు – 158 లబ్ధిదారులకు రూ. 52,35,700 రూ, సహాయాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చేతులమీదుగా అందించారు . గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు నేరుగా సహాయం అందించడం ఎంతో సంతోషకరమైన విషయం.నిలుస్తోంది, అన్నారు..




**సారు... ఇసుక ట్రాక్టర్లు ఇష్టాను రీతిగా వాగుల్లో ఇసుక తోడుతున్నాయి.... రాత్రి పగలు లేకుండా వాగులను బొందలు చేస్తున్నారు జర కట్టడి చేయండి... అంటూ జిల్లాలో ఒక అధికారికి ఓ పర్యావరణ వేత కాల్ చేశారు.... దీనిపై సదరు అధికారి నేను ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక కూపన్ మాత్రమే ఇచ్చాను... కానీ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారి పై చర్యలను మాత్రం తీసుకోలేను ఎందుకంటే నేను చారాయలకు పూనుకుంటే పై నుంచి ఒత్తిడి తో నాకు నా ఉద్యోగానికి భద్రత లేదు నాకు కుటుంభం వుంది నేను ఏమి చేయలేను .. ఇది జిల్లాలోని రెవెన్యూ అధికారి వాయిస్,.**

**రాత్రులు పగలు తేడాలేకుండా మా గ్రామాల్లో ఇస్తాను సారంగా ఇసుక ట్రాక్టర్లు తిరుగుతున్నాయి మనుషులమీదకే తోలుతున్నారు జరా సార్లు మీరైనా ఏమైనా చేయండి... ఓ సామాన్యుడి ఆవేదన.**

నిర్మాణం పేరుతో మహబూబాబాద్ జిల్లాలో నెల్లికుదురు ,నర్సింహులపేట మరిపెడ తోఋరు మండలంలోని పలు గ్రామాల్లో ఇసుక దందా జోరుగా సాగుతుంది. జిల్లా కేంద్రంతో పాటు నర్సింహులపేట మండలంలోకి గ్రామాల పరిధిలోని మున్నేరు వాగు నుంచి కొందరు వ్యక్తులు ట్రాక్టర్ల ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారుఇదేమిటని ప్రశిస్తే మేము అధికార పార్టీ నేతలం మాకు ఎదురులేదు... అప్పుడు బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు తోడుకోలేదా అంటూ నిర్లక్ష్యం సమాధానము చేనుతున్నారు , జిల్లాలో సుమారు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు సుమారు 8 వేలు మంజురైయ్యాయి ఇందులో 10 నుంచి 30% శాతం మంది ఇంటి నిర్మాణం వేగంగా చేపడుతున్నారు, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుకను ఫ్రీ గా మంజూరు చేసి ఆయా రెవిన్యూ అధికారుల అనుమతులతోకూపన్ లు తీసుకొని తరలించుకోవాలని చెప్పడం అక్రమ ఇసుకాసురులు ఇదే అదనుగా లభించింది ,

### ఒక కూపన్ పది ట్రిప్పులు

ఒకే కూపన్ అనుమతి అక్రమ ఇసుకను 5 నుంచి 10 ట్రిప్పులు తోలుతున్నారు వర్షాలు లేకపోవడంతో వాగులో నీరులేక ఇస్తాను సారంగా ఇసుక మాఫియా చెలరేగిపోయింది . వాగులో క్యూలు కట్టి మరి ఇసుక ట్రాక్టరులు జేసీబీలు దూకుడుతో తోడేస్తున్నారు , ఇసుక ట్రాక్టర్లు ఆపాలని అధికారులు చుస్తెప్రజా ప్రతినిధులతో ఫోన్ లు చేపించి మరి ఇసుకను తరలిస్తున్నారు . ఇక కొన్ని చోట్ల రెవిన్యూ అధికారుల ప్రమేయంతో .... మాకేంటి అనే దోరని లో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ ఇసుకాసురలతో కుమ్మక్కు అవుతున్నారు . జిల్లాలో ఇసుక మాఫియాపై అధికారులు కట్టడి చేసి పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు

## మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇంటి పై దాడులకు పాల్పడటం అమానవీయమైన చర్య

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



తొవ్వ ,ప్రతినిధి ,జులై 17:
మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపడం, ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు చేయడం కాంగ్రెస్ పాలనలో పరిపాటిగా మారిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు గురువారం అయన ఓ ప్రకటన ద్వారా తెలియజేస్తూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందిగా ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేయగా అధికార పక్షానికి చెందిన నాయకులు ఇంటిపై దాడి చేసి నానా దుర్భాషలాడడం హేయమైన చర్య అని ఎంపీ అన్నారు.ప్రశాంత్ రెడ్డి ఇంటిపై దాడికి దిగిన నాయకులపై కేసు నమోదు చేసి,చట్ట ప్రకారం శిక్షించాలని ఎంపీ వద్దిరాజు పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.

## రైతుల పక్షనా మాజీ మంత్రి ఎర్రబెల్లి పాదయాత్ర ... కు శ్రీకారం





తొవ్వ ,పాలకుర్తి ,జులై 17:
రైతుల పక్షాన దేవాదుల కాలువల ద్వారా చెరువులు,చెక్ డ్యాంలు నింపాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు దేవరుప్పుల మండలం మాదాపురం, దంతాల తండాల మీదుగా పాలకుర్తి మండలం శాతపురం , ఇరవెన్ను గ్రామాల నుంచి గూడూరు వరకు రైతుల పక్షాన దేవాదుల కాలువల ద్వారా చెరువులు,చెక్ డ్యాంలు నింపాలని దేవాదుల ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కాలువల వెంబడి పాదయాత్ర సంకల్పించారు నీళ్లు లేక రైతులు నారుమళ్లు కూడ దున్న లేని దుస్థితి నీ చూసి రైతులు అరిగోస పడుతుంటే వారి పక్షాన పంట కాలువల ద్వారా చెరువులను,చెక్ డ్యాం లను నింపాలని ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని తలపెట్టారు. ప్రతి మండలం లోని వివిధ గ్రామాల రైతులు తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల ఇంచార్జులు,అధ్యక్షులు కార్యదర్శి లు,ముఖ్య కార్యకర్తలు, సీనియర్ నాయకులు,పాల్గొంటారని తెలిపారు

# సీతక్క నెత్తిన బతుకమ్మ కూలింది...!

## సోషల్ మీడియాలో వైరల్



తొవ్వ ,ప్రతినిధి ,జులై 17:
ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో గురువారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి వేడుకలలో భాగంగా మహిళా సంఘాల సభ్యులు మంత్రి సీతక్కకు స్వాగతం పలికేందుకు వినూత్నంగా కూరగాయలతో బతుకమ్మలను పేర్చారు.అన్ని రకాల కూరగాయలతో కూడిన ఓ బతుకమ్మను మంత్రి సీతక్క తన తలపై పెట్టుకుని ముందుకు నడవసాగింది. అంతలోనే ఉన్నట్టుండి.. ఆ కూరగాయల బతుకమ్మ కూలిపోయింది. దీంతో కూరగాయలన్ని చెల్లాచెదురై పోయాయి. ఉన్న కూరగాయలను సర్దుకుని మంత్రి సీతక్క ముందుకు నడచింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య



తొవ్వ,మాబూబాబాద్ .జులై 17:
గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ను నూతనంగా నియమ నియామకమైన ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య, పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వెంకటయ్యను కలెక్టర్ అభినందించారు,లి

## అరాచక కాంగ్రెస్ పాలనలో దయనీయంగా గురుకులాలు

### జగిత్యాల ఘటనపై ట్విటర్ ద్వారా స్పందించిన ఎమ్మెల్సీ కవిత



తొవ్వ ,డెస్క్ ,జులై 17:
జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్ గురుకులంలో ఫుడ్ పాయిజన్ తో 30 మందికి పైగా విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో మరోసారి ప్రభుత్వ చేతగానితనం బయటపడింది.రాష్ట్రవ్యాప్తంగా నిత్యం గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వానికి సోయి లేకుండా పోయింది.ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష నాయకులపై చిల్లర మాటలు మాట్లాడటంపై పెట్టే శ్రద్ధ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంపై చూపిస్తే బాగుంటుందని ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్ ద్వారా స్పందించారు .

## ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ ఆశ్రమ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ



తొవ్వ ,ప్రతినిధి ,జులై 17:
జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ ఆశ్రమ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో మాట్లాడుతూ చదువుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం పరిసరాలు , డైనింగ్ హాల్, స్టడీ రూమ్, మరుగుదొడ్లు, లను పరిశీలించారు,పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని, వసతి గృహంలో పరిశుభ్రత పాటిస్తూ, నిత్యం శానిటేషన్ చెయ్యాలని, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, సూచించారు,

# మా భూమిని కాపాడండి సారూ...



తొవ్వ ,ప్రతినిధి ,జులై 18:
ఓ బ్యాంకు ఉద్యోగి మా భూమిని ఆక్రమించాడని ఓ కుటుంబం ఆవేదన చెందుతూ సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట పురుగుల మందు డబ్బాతో నిరసనవ్యక్తంచేశారు నల్లగొండ జిల్లా మొలకచర్ల గ్రామానికి చెందిన దళిత కుటుంబం డిమాండ్ చేస్తుంది. మిర్యాలగూడలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం పురుగుల మందు డబ్బాలతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 158, 153లోని ప్రభుత్వ భూమిలో ఏళ్ల తరబడి తాము కబ్జాలో ఉన్నామని, అట్టి భూమి పట్టాలు కూడా ఉన్నాయన్నారు. కాగా తమ పక్కన ఉన్న భూమిని కొనుగోలు చేసిన బ్యాంకు ఉద్యోగి రామకోటి తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ, పొలం సరి హద్దులు చెరిపేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహశీల్దార్కు ఫిర్యాదు చేసినప్పటికీ కబ్జాదారునికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తమకు సమాచారం లేకుండానే సర్వే చేసి రామకోటికి అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారని ఆరోపించారు. దీనిపై సబ్ కలెక్టర్ పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఐదుగురు కస్తూర్బా విద్యార్థినులకు అస్వస్థత



తొవ్వ డెస్క్ ,జులై 17:
ఐదుగురు కస్తూర్బా విద్యార్థినులకు అస్వస్థత గురవగా సంగారెడ్డి జిల్లా ఆస్ప త్రికి తరలించారు. ఈ ఘటన న్యాల్కల్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో జరిగింది. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రంలో గల కస్తూర్బా పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు అస్వ స్థతకు గురయ్యారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగి ఉండొచ్చని వైద్యులు భావిస్తున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో 8వ తరగతికి చెందిన స్వప్నాభాయి, పూజ, మీనాక్షి, సాక్షి, సోనీ భాయి ఉన్నారు. బుధవారం రాత్రి జరిగిన ఈ సంఘటనతో అప్రమత్తమైన ఉపాధ్యాయులు వెంటనే వారిని న్యాల్కల్ ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించి తదుపరి జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి పంపించారు. మరిన్ని ఉన్నత స్థాయి పరీక్షల నిమిత్తం వీరు సంగారెడ్డి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేశారు. గతేడాది సైతం ఈ పాఠశాలలో ఇలాంటి సంఘటన జరిగింది. మరోమారు ఇది పునరావృతం కావడంలో నిర్వాహకుల నిర్లక్ష్యం కొటొచ్చినట్లు కనిపిస్తుందని పూర్తిస్థాయి విచారణ నిర్వహించాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే ఆస్పత్రిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డీఈఓ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ప్రభు, ఎంఈవో మారు తి ఇతర అధికారులు పాఠశాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. విద్యార్థుల ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.
మరోఘటన

### లక్ష్మీపూర్ ఎంజేపీలో ఫుడ్ పాయిజన్

తొవ్వ జగిత్యాల:
జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ ఎంజేపీ గురుకుల పాఠ శాలలో ఫుడ్ పాయిజన్తో పలువురు విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు. గత రాత్రి వండిన చికెన్ కర్రీలో మసాలా కారం ఎక్కువవడంతో విద్యార్థు లకు అజీర్ణం, వాంతులు సమస్య తలెత్తినట్లు అధి కారులు ప్రాథమికంగా గుర్తించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచన మేరకు పాఠశాల ఆవరణలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి 40 మంది విద్యార్థు లకు చికిత్స అందించినట్లు డీఎంహెచ్ వో ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎక్కువగా అస్వస్థతకు గురైన ఐదుగురు విద్యార్థులను జగిత్యాల ఎంసీహెచ్ లోని తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. విద్యా ర్థుల తల్లిదండ్రులు అధైర్యపడాల్సిన అవసరం లేదని పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. పాఠశాలను సందర్శించిన వారిలో ఉప వైద్యాధి కారి శ్రీనివాస్, కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సౌజన్య, డీపీఓ రవీందర్ ఉన్నారు.

## పాలకుర్తిలో ఘనంగా మహిళా శక్తి సంబురాలు



తొవ్వ ,పాలకుర్తి ,జులై 17:
పాలకుర్తిలో ఘనంగా మహిళా శక్తి సంబురాలు నిర్వహించారు. 5.13.34 కోట్ల వడ్డీలేని రాయితీ చెక్కులను స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ,జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షైక్ చేతలమీదుగా అందించారు గురువారం .పాలకుర్తి మండల కేంద్రంలోని బాషరత్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన 519 స్వయం సహాయక సంఘాలకు రూ.40.94 కోట్ల రుణాలు పంపిణీ చేయగా, 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి గాను 4247 సంఘాలకు రూ.13.34 కోట్ల వడ్డీలేని రాయితీ చెక్కులు అందించి మహిళా సాధికారత ను వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మహిళా సంఘాల అభివృద్ధి ద్వారా గ్రామీణ స్థాయిలో సమాజం అభివృద్ధి చెందుతుంది. ఈ రుణాలు ఆయా కుటుంబాలకు కొత్త జీవనోపాధికి మార్గం వేస్తాయి, అని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు జీవితాలలో భారీ మార్పులను తీసుకువస్తున్నారు. ఈ కార్యక్రమాలు సమాజ నిర్మాణానికి భద్రమైన బలంగా నిలుస్తాయి, అని అన్నారు..ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, డీఆర్డీఏ, ఆడిసినల్ డీఆర్డీఏ, డీబీఎం, ఏపీఎం, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, బ్యాంక్ ప్రతినిధులు, సంఘాల కోఆర్డినేటర్లు, మహిళా సభ్యులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు..

